## ఆదివాసీ కాంగ్రెస్ జాతీయ కోఆర్డినేటర్‌గా

# వెంకటేష్ చౌహాన్



- గిరిజన, ఆదివాసీ సమస్యలపై దశాబ్ద కాలంగా పోరాటం
- హెచ్‌సీయూ రోహిత్ వేముల న్యాయ పోరాట ఉద్యమానికి నాయకత్వం
- ఉద్యమకారునికి ఏఐసీసీ నుంచి తగిన గుర్తింపు

3

www.netifocusnews.com
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
గురువారం 11, డిసెంబర్ 2025 పేజీలు:4

## కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను

# గెలిపించండి

### పాలకుర్తి ఎమ్మెల్యే పాలకుర్తి యశస్వినిరెడ్డి టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీరెడ్డి





తొర్రూరు, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి /ఒరుగంటి సైదులు)-డిసెంబర్ 10:

రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. పంచాయితీ ఎన్నికల సందర్భంగా బుధవారం మండలంలోని ఈదులకుంట తండా, బోజ్యా తండా, పెద్ద మంగ్య తండా,టీక్య తండా, అమ్మాపురం, ఖానాపురం, గోపలగిరి, చీకటయపాలెం, మాటేడు, కిష్టాపురం, సోమవరపు కుంట తండా, కంటయపాలెం గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ఆయా గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలోనే ఎక్కడలేని అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని, మిగతా 2లో..

## స్థానిక ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తున్న

# ఝాన్సీ, యశస్వినీరెడ్డి



- పాలకుర్తిలో జోరుగా ప్రచారం నిర్వహిస్తున్న అత్తాకోడళ్లు
- కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి మీ గ్రామాలను అభివృద్ధి చేసి చూపిస్తాం: ఝాన్సీ, యశస్వినిరెడ్డి
- ప్రతిపక్షాల వ్యూహాలను తిప్పికొడుతున్న అత్తా కోడళ్ళు
- పాలకుర్తిలో ఎన్నికల వేళ కాంగ్రెస్‌లోకి భారీగా వలసలు
- కారు దిగి కాంగ్రెస్‌లోకి  బీఆర్ఎస్ శ్రేణులు
- నియోజకవర్గం అంతటా బీఆర్ఎస్‌కు ఎదురుదెబ్బే
- వ్యూహంతో ముందుకు వెళ్తున్న ఝాన్సీ, యశస్వినీరెడ్డి



పూర్తి కథనం మెయిన్‌లో..





# కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలి

(మొదటి పేజీ తరువాయి)

25 లక్షల మంది రైతులకు రూ.21వేల కోట్ల రుణమాఫీ చేసిందన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన రెండేళ్లలో రూ.2కోట్ల నిధులతో నియోజకవర్గంలో అభివృద్ధి చేశానని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. గ్రామాలలో అభివృద్ధి జరగాలంటే అధికార పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు.ఇతర పార్టీల అభ్యర్థులు ఇచ్చే మద్యం, డబ్బులకు ఆశపడి వారికి ఓటు వేస్తే గ్రామంలో అభివృద్ధి పనులు ఆగిపోతాయన్నారు. గ్రామాలు అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ మాజీ సభ్యుడు ముత్తినేని సోమేశ్వరరావు,ఆయా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు రజిని బానోతు, మాలోత్ కాలి, జాటోత్ రవి నాయక్, జాటోత్ శ్రీకాంత్ నాయక్,ముద్దం నిర్మల మహబూబ్ రెడ్డి, మహమ్మద్ మహిపాషా, యనమల సావిత్రి శ్రీనివాస్, చిదిరాల కృష్ణమూర్తి, కలువకొలను దినేష్ రాజు, గూడెల్లి కొమరమ్మ రామచంద్రయ్య, బానోత్ సాగర్, మోకాటి సుజాత వెంకన్న, ఆయా గ్రామాల ఇన్చార్జులు పెదగాని సోమయ్య, చాపల బాపు రెడ్డి, డాక్టర్ సోమేశ్వరరావు, మంగళపల్లి రామచంద్రయ్య, మాలోతు సునీత రాజేందర్, సర్వి వెంకన్న, జలకం శ్రీనివాస్, వెంకటాచారి, కుషాల్, హేమంత్ నాయక్, మనోహర్, జాటోతు రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# నేడే తొలి విడత పల్లె పోరు

- ఉదయం 7 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్

**హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్)-డిసెంబరు 10:**

పంచాయతీ ఎన్నికల్లో భాగంగా తొలివిడత పోలింగ్, ఓట్ల లెక్కింపు ప్రక్రియను నేడు (గురువారం) నిర్వహించనున్నట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ (ఎస్ఈసీ) రాణి కుముదిని తెలిపారు. ఇందుకోసం అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు వెల్లడించారు. బుధవారం ఎస్ఈసీ కార్యాలయంలో ఏడీజీపీ మహేశ్ భగవత్, పీఆర్ డైరెక్టర్ సృజన, ఎస్ఈసీ కార్యదర్శి మంద మకరంద్‌తో కలిసి ఆమె మీడియాతో మాట్లాడారు. షెడ్యూల్ ప్రకారం తొలి విడతలో 189 మండలాల పరిధిలో 4,236 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉండగా, అందులో 395 పంచాయతీల్లో సర్పంచ్ పదవులు ఏకగ్రీవం అయ్యాయని చెప్పారు. 3,834 గ్రామ పంచాయతీలకు గురువారం పోలింగ్ జరగనున్నట్లు తెలిపారు. మిగిలిన 5 గ్రామాల్లో ఒక్క నామినేషన్ దాఖలు కాకపోవటంతో పోలింగ్ జరగటం లేదు. అదేవిధంగా 9,633 వార్డు సభ్యుల స్థానాలు ఏకగ్రీవమైనట్లు వెల్లడించారు. ఈ ఎన్నికల కోసం మొత్తం 37,562 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా, సుమారు 93,905 మంది పోలింగ్ సిబ్బంది విధుల్లో పాల్గొంటున్నారని వివరించారు. తొలి విడతలో 3,834 సర్పంచ్ స్థానాల్లో 12,960 మంది, 27,628 వార్డు స్థానాల్లో 65,455 మంది పోటీపడుతున్నట్లు వివరించారు. ఉదయం 7 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ జరుగు తుందని, మధ్యాహ్నం 2 నుంచి ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టి ఫలితాలను వెల్లడిస్తామని చెప్పారు. సాయంత్రం లోపే ఉపసర్పంచ్‌ల ఎన్నిక ప్రక్రియను కూడా పూర్తిచేస్తామని తెలిపారు. తొలి విడతలో మొత్తం 56,19,430 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు వెల్లడించారు. పోలీసుల తనిఖీల్లో ఇప్పటి వరకు రూ.7,54,78,535 విలువైన వస్తువులు, నగదు ను సీజ్ చేసినట్లు తెలిపారు. అందులో రూ.1.70 కోట్ల నగదు, రూ.2.84 కోట్ల విలువైన మద్యం, రూ.2.22 కోట్ల విలువైన మాదక ద్రవ్యాలు, రూ.64.15 లక్షల విలువైన ఇతర వస్తువులు ఉన్నా యని వివరించారు. కోడ్ ఉల్లంఘనకు పాల్పడిన 3,214 మందిపై ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశామని, 31,428 మంది పోలీసుల సమక్షంలో బైండోవర్ అయినట్లు వివరించారు.



### పల్లె బాట పట్టిన ప్రజలు

పోలింగ్ నేపథ్యంలో హైదరాబాద్‌లో ఉంటున్న ఆయా ప్రాంతాల ప్రజలు గ్రామాల బాట పట్టారు. ఎంజీబీఎస్, జేబీఎస్, ఎల్‌బీనగర్, అఫ్జల్‌గంజ్, ఆరాంఘర్ వంటి ప్రధాన బస్టాండ్లు బుధవారం కిటకిటలాడాయి. బస్సుల్లో సీట్ల కోసం ఫీట్లు చేయాల్సి వచ్చింది. చాలా బస్సుల్లో సీట్లు దొరక్క నిల్చునే ప్రయాణం చేశారు. కొన్ని రూట్లలో ఆర్టీసీ అదనపు బస్సులు నడుపుతోంది. అవి కూడా చాలక ప్రజలు ప్రైవేటు వాహనాల్లో సొంత గ్రామాలకు వెళ్లారు. గ్రామాల్లో సర్పంచ్, వార్డు సభ్యులుగా పోటీ చేస్తున్న అభ్యర్థులు కూడా ఓటర్ల కోసం సొంతంగా వాహనాలను ఏర్పాటు చేశారు. ఎన్నికల సందర్భంగా హైదరాబాద్ నుంచి అన్ని రూట్లలో అదనపు బస్సులు నడుపుతున్నట్లు అధికారులు తెలిపారు.

### 537 ఫ్లయింగ్ స్క్వాడ్స్: డీజీపీ

పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని రకాల భద్రతా చర్యలు చేపట్టామని డీ జీపీ శివధర్‌రెడ్డి తెలిపారు. తొలిదశ పోలింగ్ జరుగుతున్న ప్రాంతాల్లో 537 ఫ్లయింగ్ స్క్వాడ్స్ ఆయుధాలతో సిద్ధంగా ఉంటారని, 155 సర్వేలెన్స్ బృందాలను రంగంలో దింపామని బుధవారం వెల్లడించారు. 54 చెక్‌పోస్టుల ను ఏర్పాటు చేశామని చెప్పారు.

# ఆదివాసీ కాంగ్రెస్ జాతీయ కోఆర్డినేటర్‌గా డాక్టర్ వెంకటేష్ చౌహాన్

-గిరిజన, ఆదివాసి సమస్యలపై దశాబ్ద కాలంగా పోరాటం

-హెచ్ సీ యూ రోహిత్ వేముల న్యాయ పోరాట ఉద్యమానికి నాయకత్వం

-ఉద్యమకారునికి ఏఐసీసీ నుంచి తగిన గుర్తింపు

-జాతీయ పదవి రావడంతో హర్షాతిరేకాలు

తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు డిసెంబర్ 10

గిరిజన, ఆదివాసి, ప్రజాస్వామిక ఉద్యమాల్లో దశాబ్ద కాలంగా కీలక భూమిక పోషిస్తున్న డాక్టర్ వెంకటేష్ చౌహాన్ కు ఏఐసీసీ నుంచి గుర్తింపు దక్కింది. ఆయనను ఏఐసీసీ ఆదివాసీ కాంగ్రెస్ జాతీయ కోఆర్డినేటర్ గా నియమిస్తూ ఏఐసిసి జాతీయ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ ఉత్తర్వులు జారీ చేశారు. జాతీయస్థాయిలో వివిధ రాష్ట్రాల నుంచి 26 మందిని జాతీయ ఆదివాసీ కాంగ్రెస్ కోఆర్డినేటర్ గా నియమించగా తెలంగాణ నుంచి డాక్టర్ వెంకటేష్ చౌహాన్ నియమితులు కావడం గమనార్హం. ఏఐసీసీ అగ్రనేత, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ప్రదాత సోనియా గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని జాతీయ కాంగ్రెస్ నాయకత్వం ఆదివాసీ కాంగ్రెస్ జాతీయ కోఆర్డినేటర్ల ఎంపిక చేపట్టింది. తెలంగాణ రాష్ట్రం నుంచి గిరిజన, సామాజిక ఉద్యమాల్లో



నాయకత్వం వహిస్తూ ప్రజలను జాగృతం చేస్తున్న చౌహాన్ ను గుర్తించిన కాంగ్రెస్ అధిష్టానం కీలక బాధ్యతలు అప్పగిస్తూ నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో తెలుగు విభాగంలో డాక్టరేట్ అందుకున్న వెంకటేష్ అదే విశ్వవిద్యాలయంలో జరిగిన రోహిత్ వేముల పోరాటంకు నాయకత్వం వహించాడు. ఆ సమయంలో ఏఐసీసీ అగ్ర నేత రాహుల్ గాంధీ తో కలిసి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో నిరసన దీక్షలో పాల్గొన్నాడు. రాహుల్ గాంధీ చౌహాన్ పోరాటపటిమను ఆనాడే గుర్తించి మంచి లీడర్ గా ఎదుగుతావంటూ ప్రశంసించాడు.

రోహిత్ వేముల ఉద్యమంలో ప్రభుత్వ నిర్బంధ కాండను ఎదుర్కొంటూ జైలు జీవితం గడిపాడు. తదనంతరం ఎస్టీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ ఫలాలు దక్కడం లేదనే ఆవేదనతో గిరిజన శక్తి సంఘంను ఏర్పాటు చేసి తండాల్లో, ఆదివాసి గూడాల్లో పోరాటాలు నిర్వహించాడు. రిజర్వేషన్ల పెంపు, తండాలను, ఆదివాసి గూడాలను గ్రామపంచాయతీలుగా ప్రకటించాలని, ములుగులో కేంద్రీయ గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుకై ఢిల్లీ స్థాయిలో చేసిన ఉద్యమాలు కాంగ్రెస్ జాతీయ నాయకత్వాన్ని ఆకర్షించాయి.

ఇటీవల బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని విస్తృత ప్రచారం నిర్వహించాడు. రాష్ట్రవ్యాప్తంగా గిరిజనులకు ఎక్కడ అవమానం, అన్యాయం జరిగినా అక్కడ వెంకటేష్ చౌహాన్ నిలబడి పోరాడుతున్నాడు.

కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ గల కార్యకర్తగా పేరొందిన ఆయన గిరిజన ఉద్యమాలతో పాటు దళిత, ఇతర సామాజిక వర్గ ఉద్యమాల్లోనూ ముందు వరసలో నిలుస్తున్నాడు.

ఆయన నాయకత్వం జాతీయస్థాయిలో అవసరమని గుర్తించిన ఏఐసీసీ జాతీయ ఆదివాసీ కాంగ్రెస్ నేషనల్ కోఆర్డినేటర్ గా నియమించి చౌహానుకు సముచిత గుర్తింపునిచ్చింది.


ఈ సందర్భంగా డాక్టర్ వెంకటేష్ చౌహాన్ మాట్లాడుతూ....

ఆదివాసీ , గిరిజన సమస్యలపై జాతీయస్థాయిలో గళ0 విప్పేందుకు ఈ పదవి దోహద పడుతుందని, ఈ పదవిని హోదాగా చూడకుండా ఆదివాసీ సమాజ అభ్యున్నతి, హక్కుల పరిరక్షణ, కాంగ్రెస్ సిద్ధాంతాల బలోపేతానికి ఒక ధ్యేయంగా మార్చుకుంటానన్నారు. నాపై నమ్మకం ఉంచి కీలక బాధ్యతలు అప్పగించడానికి సహకరించిన ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, ధనసరి సీతక్క, ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యేలు జాటోతు రాంచందర్ నాయక్, బాలు నాయక్‌లకు డాక్టర్ వెంకటేష్ చౌహాన్ కృతజ్ఞతలు తెలిపారు.

# ఆశీర్వదించండి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా

పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు డిసెంబర్ 10

ఈనెల 14న జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో తనను ఆశీర్వదించి సర్పంచ్ గా గెలిపిస్తే ఉప్పరగూడెం గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దుంపల శ్రీదేవి అన్నారు. బుధవారం గ్రామంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దుంపల శ్రీదేవి మాట్లాడుతూ.. గ్రామంలో పేద ప్రజలకు అండగా నిలుస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో చనిపోయిన పేద కుటుంబాలకు బియ్యం అంద జేస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో ప్రతి సంవత్సరం వినాయక విగ్రహాలు అందించి ప్రతి వినాయక విగ్రహాల వద్ద మహా అన్నదాన కార్యక్రమాలను చేసినట్లు తెలిపారు. రామాలయ ఆలయంలో సీతారాముల విగ్రహాలు ప్రతిష్టాపన చేయించినట్లు తెలిపారు. జరగబోయే సర్పంచ్ ఎన్నికల్లో తనను



గెలిపిస్తే పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,టీపీసీసీ ఝాన్సీ రెడ్డి ల సహకారంతో గ్రామంనీ అభివృద్ధి దిశలో ఉంచుతానని తెలిపారు. గ్రామంలో అన్ని వీధులలో వీధిలైట్లు,డ్రైనేజీ, సిసి రోడ్లు,మురికి కాలువలు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. కత్తెర గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రచారంలో అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# హర్ష బ్యాంకెట్ హాల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ మఠం భిక్షపతి

నేటి ఫోకస్ న్యూస్ : భామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ డిసెంబర్10

సదాశివపేట పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన హర్ష బ్యాంకెట్ హాల్ ప్రారంభోత్సవానికి మాజీ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ మఠం బిక్షపతి హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో %దీ=ూ% రాష్ట్ర నాయకులు శివరాజ్ పాటిల్,చింత సాయినాథ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కోడూరి రమేష్, మాజీ కౌన్సిలర్ లు ఇంద్రమోహన్ గౌడ్,విద్యాసాగర్రెడ్డి,శ్రీనివాస్,ఆకుల శివ,కోడూరి అంజయ్య బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాణిక్ రావు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కంది క్రిష్ణ,విశ్వనాథం,పట్నం సుభాష్ మరియు పట్టణ పుర ప్రముఖులు బంధు మిత్రులు పాల్గొన్నారు

# అమీన్ పూర్ స్వరూపం చిన్న భిన్నం చేసిన GHMC విభజన : బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అదెల్లి రవీందర్

నేటి ఫోకస్ న్యూస్ : వామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ డిసెంబర్ 10



GHMC విభజన అమీన్పూర్ అమీన్పూర్ను చిన్నభిన్నం చేసి స్వరూపం ముక్కలుగా చేసిందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అదెల్లి రవీందర్ ఆవేదన వ్యక్తం చేశారు. శాస్త్రయ పద్ధతిలో విభజన జరుగకుండా ఇష్టరాజ్యాంగ అమీన్ పూర్ గ్రామాన్ని ముక్కలుగా చేశారాణి అధికారిలు ఇష్ట రాజ్యాంగ అమీనాపూర్ గ్రామాన్ని విచ్చిన్నం చేశారాణి మండిపడ్డారు. అమీనాపూర్ లోని పీజేరి ఎంక్లవే %ఎమీ% కాలనీ తదితర కలనీలు దీప్తి శ్రీనగర్లో కలపడం దారుణమాని కిష్టారెడ్డి పేట్ పేట్ సుల్తానుపురం అమీనాపూర్ ముక్కలుగా చేసి కలపడం అమీన్ పూర్ గ్రామాన్ని కావాలని ముక్కలు చేసినట్లుగా ఉందని తెలిపారు. %+ఎవీజ% అధికారుల తప్పిదం పై త్వరలో పార్టీలో చర్చించి కార్యాచరణ రూపొందిస్తామని %+ఎవీజ% తప్పిదన్ని ప్రజల ముందు ఉంచుతామణి %+ఎవీజ% మెడలు ఉంచుతామణి హెచ్చరించారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికలకు అధికారులు సర్వం సిద్ధం



## మండల అభివృద్ధి అధికారి లక్ష్మి

**నేటి ఫోకస్ న్యూస్ : బామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ డిసెంబర్10.**

గురువారం నాడు నిర్వహించేగ్రామ పంచాయితీ మొదటి విడత ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నారని మండల అభివృద్ధి అధికారి లక్ష్మి అన్నారు.హౌఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామపంచాయతీన్నికలలో సదాశివపేట మండలంలో నేడు 30 గ్రామపంచాయతీలలోహౌసర్పంచ్ మరియు 272 వార్డు నంబర్ లకు ఉదయం ఏడు గంటలనుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఎన్నికలు జరగనున్నాయి.అనంతరం ఈ రోజేహౌ ఎన్నికల లెక్కింపు జరిపి ఫలితాలు వెలువడనున్నాయి.ఈ సందర్భంగా బుధవారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణం లోహౌవివిధ మండలాల నుండి వచ్చిన పోలింగ్ సిబ్బందికి పది కౌంటర్లను ఏర్పాటు చేసి ఎన్నికల సామగ్రిని అందించి బస్ ల ద్వారా వివిధ గ్రామపంచాయతీ లకు పోలీస్ భద్రతా పర్యవేక్షణలో 5 రూట్లలో తరలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల పరిశీలకులు అంబదాస్ రాజేశ్వరరావు, రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ రాజేందర్,తాసిల్దార్ బాలరాజ్, మండల పంచాయతీ ఆఫీసర్ సంతోష్,మాస్టర్ ట్రైనర్ శ్రీకాంత్ జోషి,కిష్టయ్య,జోనల్ అధికారులైన శంకర్, సుభాష్ రమేష్, సంతోష్ కుమార్, రవికుమార్ ఎన్నికల సామగ్రి పంపిణీ అధికారులైన రామకృష్ణ, అమీరుద్దీన్, అక్బర్ ,జర్నయ నవీన్ కుమార్, మల్లేశం, మహమ్మద్ యూసుఫ్, సురేష్,అబ్దుల్ కలాం, మల్లేశం, సీనయ్య, ప్రవీణ మరియు వివిధ పంచాయతీ సెక్రటరీలు, మరియు ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.





## ఎమ్మెల్యే శ్రీ ధన్ పాల్ సత్యనారాయణ కిసాన్ ఫ్యాషన్ మాల్ ప్రారంభోత్సవం

**నేటి ఒక న్యూస్ : బామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ డిసెంబర్ 10**

మెదక్ జిల్లా మెదక్ పట్టణ కేంద్రంలో బీజేపీ ఎమ్మెల్యే శ్రీ ధన్ పాల్ సూర్యనారాయణ కిసాన్ ప్యాషన్ మాల్ ఓపెనింగ్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిలు గా పాల్గొన్న %మీాజ ణతీ%. అంజిరెడ్డి. ఈ కార్యక్రమంలో మెదక్ ఎంపీ శ్రీ రఘునందన్ రావు, స్థానిక ఎమ్మెల్యే శ్రీ మైనంపల్లి రోహిత్ రావు , మాజీ ఎమ్మెల్యే మైనం పల్లి హనుమంత రావు ,పాల్గొన్నారు.

## సాధారణ ఎన్నికలను మించి స్థానిక ఎన్నికల ప్రచారం

### హామీలను గుప్పిస్తూ...సొంత ఎజెండాలతో కరపత్రాలు

### తొలవిడతలో రాత్రివేళ్లలోనూ ఓట్లు అభ్యర్థన

**ఆదిలాబాద్,డిసెంబరు10(నేటి ఫోకస్ న్యూస్):**

గ్రామాల్లో పంచాయతీ ఎన్నికలు సాధారణ ఎన్నికలను తలపిస్తున్నాయి. పంచాయతీ ఎన్నికల్లో గెలిచేందుకు అభ్యర్థులు పోటాపోటీగా ప్రయత్నాలు చేస్తున్నారు. మంగళవారంతో తొలివిడత ఎన్నికల ప్రచారం ముగిసింది. గురువారం ఉదయం తొలివిడత ఎన్నికల పోలింగ్ పక్రియ ప్రారంభంకానుంది. తొలి విడత కింద 6 మండలాల పరిధిలో 166 గ్రామ పంచాయతీలు, 1390 వార్డు మెంబర్ స్థానాలకు గురువారం ఎన్నికలు జరగనున్నాయి. దీంతో అభ్యర్థులు ఓటర్ల మద్దతు కోసం విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. సొంతంగా మేనిఫెస్టోలను రూపొందిస్తూ.. ప్రచారం చేపట్టడం విశేషం. ఒప్పంద పత్రాలు, బాండ్ పేపర్లను రాసి ఇస్తున్న వైనం గతంలో ఎప్పుడూ లేదు. వివిధ రకాల ప్రలోభాలతో ఓటర్లకు ఎర వేస్తున్నారు. ప్రశాంతంగా ముగిసిన తొలివిడత ఎన్నికల ప్రచారం మ-ంగియడంతో రాత్రి వేళల్లో నేరుగా కలుసుకుని ఓటును అభ్యర్థించారు. పంచాయతీ ఎన్నికల్లో ఓట్లను రాబట్టేందుకు అభ్యర్థులు దేనికైనా తగ్గేదే లేదంటున్నారు. అప్పులు చేసి మరీ ఎన్నికల్లో నెగ్గేందుకు సిద్ధమవుతున్నారు. తొలివిడత ఎన్నికలు జరగే గ్రామాల్లో అభ్యర్థులు చివరి ప్రయత్నాలు చేస్తున్నారు. పంచాయతీ ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న అభ్యర్థులు ప్రధాన పార్టీల మద్దతుతో గెలిచేందుకు ఎ÷-లాన్ చేస్తున్నారు. మద్దతు ఇచ్చి గెలిపిస్తే ఊరిని బాగు చేస్తామని హామీలు గుప్పిస్తున్నారు. అయితే గత పక్షం రోజులుగా సాగిన మొదటి విడత ఎన్నికల ప్రచారం మంగళవారంతో ప్రశాంతంగా ముగిసింది. పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులందరూ స్థానిక సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ముఖ్యంగా మురుగునీటి కాలువల నిర్మాణం, సీసీ రోడ్లు, విద్యుత్ దీపాలు, పారిశుధ్యం, అసంపూర్తిగా ఉన్న ఆలయాలు, కుల సంఘ భవనాల నిర్మాణం పనులపై హామీలు ఇస్తున్నారు. అలాగే తమను గెలిపిస్తే గ్రామాల్లో చేపట్టే పనులకు సంబంధించిన వివరాలను సోషల్ మీడియాలో జోరుగా వైరల్ చేస్తూ ప్రచారం చేసుకుంటున్నారు.

## ఫ్రస్టేషన్‌లో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం

### అన్ని ఆరోపణలకు ఆధారాలతో సమాధానమిస్తా..

### మీడియా సమావేశంలో జాగృతి అధ్యక్షురాలు కవిత

**హైదరాబాద్,డిసెంబరు10(నేటి ఫోకస్ న్యూస్):**

కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తనను వ్యక్తిగతంగా టార్గెట్ చేయటం ఆయన ఫస్టేష్రన్‌ను బయట పెడుతోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. ఆయన చేసిన అన్ని ఆరోపణలకు ఆధారాలతో సహా వివరణ ఇస్తానన్నారు. కూకట్‌పల్లిలో 15 ఏళ్లుగా ఉన్న సమస్యలనే తాను చెప్పానని తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడిన మాటాలకు ఫీలయ్యేది లేదని... ప్రజలు అన్నీ గమనిస్తున్నారని అన్నారు. జాగృతి జనం బాటలో భాగంగా ఐదు రోజుల పాటు హైదరాబాద్ జిల్లాలో పర్యటిస్తామని తెలిపారు. నేడు కంటోన్మెంట్‌లోని బోయినపల్లి గవర్నమెంట్ స్కూల్‌ను సందర్శించినట్లు చెప్పారు. మన ఊరు-మన బడి కార్యక్రమంలో భాగంగా ఈ స్కూల్‌ను బాగు చేశారని.. కానీ కాంపౌండ్ వాల్, సీసీ కెమెరాలు లేవన్నారు. వాటిని తాము ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ స్కూళ్లోనే అంగన్ వాడీని కూడా కలిపారని... కానీ అంగన్‌వాడీలో హెల్పర్లు లేరన్నారు. జనం బాటలో భాగంగా విద్య, వైద్యం మీద ఫోకస్ పెట్టామని వెల్లడించారు. స్కూల్స్, హాస్పిటల్స్‌లో మౌలిక వసతులు ఎలా ఉన్నాయన్నది పరిశీలిస్తున్నామన్నారు. ఇండ్లు, ఇళ్ల పట్టాలను లేని వారి సమస్యలు కూడా తెలుసు కుంటున్నామన్నారు. తమ వరకు చేయగలిగేది ఒక సంస్థగా చేస్తామని స్పష్టం చేశారు. టాప్ టెన్ విద్యార్థులకు జాగృతి తరఫున స్కాలర్ షిప్‌లు ఇస్తామని ప్రకటించారు.

ఏ జిల్లాకు వెళ్లినా ప్రజల నుంచి ఆదరణ, సమస్యలు పరిష్కరించే అవకాశం ఉంటోందన్నారు. ప్రజల సమస్యలను వీలైనంతగా పరిష్కరిస్తామని ప్రకటించారు. గత ప్రభుత్వంలో తనను నిజామాబాద్‌కే పరిమితం చేశారని.. అప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా ఏం జరుగుతుందో చూడలేదన్నారు. తెలంగాణ వచ్చాక ఏం జరిగింది... ఏం జరగలేదన్నది జనం బాట కార్యక్రమం ద్వారా తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. తాము చేయగలిగేవి చేస్తామని... మిగిలిన సమస్యలపై ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు. మంచిని మంచి, చెడును చెడు అనే అంటామని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో ప్రతిపక్షం పట్టించుకోవటం లేదని... పాలక పక్షం అసలే పట్టించుకుంట లేదని.. అందుకే జాగృతి జనం గళమై పనిచేస్తోందని కవిత పేర్కొన్నారు.

## ఇందిరమ్మ చీరల్లో కమీషన్ల కక్కుర్తి

### మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు

**వరంగల్,డిసెంబర్10(నేటి ఫోకస్ న్యూస్):**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా పంపిణీ చేస్తున్న ఇందిరమ్మ చీరల పంపిణీలో, మహిళా సంఘాల పేరుతో తీసుకున్న రూ.450 కోట్ల రుణంలో కమీషన్లకు కక్కుర్తి పడి అతి పెద్ద కుంభకోణం జరిగిందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు అన్నారు. బుధవారం మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలంలోని బొజ్జన్నపేట గ్రామంలో నిర్వహించిన సర్పంచి ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ హామీలతో ప్రజలను నమ్మించి మోసం చేసి అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆ హామీల అమలులో విఫలమయ్యారని చెప్పారు. ఉచిత గ్యాస్ సిలిండర్ రాయితీ పేరుతో ప్రజలను మోసం చేశారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజన బిడ్డల హక్కులను కాలరాసే ప్రయత్నం చేసిందన్నారు. రైతు బంధు, భరోసా పథకం అమలు చేసి రైతులకు అండగా నిలిచిన ఆపద్బాంధవుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. భారత రాష్ట్ర సమితి సర్పంచి అభ్యర్థి ప్లలెల పావనిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచార కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యురాలు బియ్యాల నళినీదేవి, మాజీ సర్పంచి ఫీర్నాకి రజిత, మాజీ ఎంపీటీసీ సభ్యుడు అనిల్, సోమేశ్వర్ రావు, ధీరజ్ రావు, పలువురు పాల్గొన్నారు.